# సూర్య

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

మంగళవారం 20 ఫిబ్రవరి 2024

పేజీలు 8


## పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచితస్థానం కల్పిస్తాం



### - ఎంపీఆదాల

### వైసీపీలో చేరిన మాజీ కార్పొరేటర్

### 30వ డివిజన్ నుంచి 500 మంది

### వైయస్సార్సీపీలో చేరిక

మాజీ కార్పొరేటర్, మాజీ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రావులపల్లి వెంకటజ్యోతి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, నెల్లూరు రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైయస్సార్సీపీ లో చేరారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్యాలయంలో ఆమె తన అనుచరులతో ఎంపీ ఆదాల సమక్షంలో వైయస్సార్సీపీ కండువా కప్పుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ., అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై, గడిచిన 10 నెలల కాలంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి స్వచ్ఛందంగా పార్టీలో చేరేందుకు ముందుకు వచ్చిన మాజీ కార్పొరేటర్ రావులపల్లి వెంకట జ్యోతిని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వైయస్సార్సీపీ కండువా కప్పి ఆప్యాయంగా పార్టీలోకి ఆహ్వానించారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న సంక్షేమ., అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై అనేకమంది వివిధ పార్టీల నుంచి స్వచ్ఛందంగా వైయస్సార్సీపీలో చేరుతున్న ప్రతి ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచితస్థానం కల్పిస్తామని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. అదేవిధంగా పార్టీ నాయకుల సమిష్టి సమన్వయంతో 30వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ నుండి షేక్ ఖాసిం భాయ్ ఆధ్వర్యంలో పలువురు వైయస్సార్సీపీలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన వారికి వైయస్సార్సీపీ కండువా కప్పి పార్టీలోకి

మిగతా 2లో

## గడువులోగా అర్జీలను పరిష్కరించాలి





### .. జిల్లా కలెక్టర్ హరి నారాయణన్

**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**జగనన్నకి చెబుదాం (స్పందన) అర్జీలు నిర్ణీత గడువులోగా  పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్  అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కలెక్టర్ హరినారాయణన్, డి ఆర్ ఒ %ూ%. లవన్న, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, డి. పి ఒ సుస్మిత ప్రజల నుండి అర్జీలు స్వీకరించి అధికారులకు ఇచ్చి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలు సత్వరమే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని

మిగతా 2లో

## జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలిని కలిసిన జిల్లా ఎస్పీ



**నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్:**నెల్లూరులో జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయ భారతి సాయిని జిల్లా ఎస్పీ డాక్టర్ కె. తిరుమలేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆమెకు జిల్లా ఎస్పీ పుష్ప గుచ్చం అందజేశారు. విజయ భారతి సాయి జిల్లాలోని పలు అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లాలో ప్రజల పట్ల తీసుకుంటున్న రక్షణ చర్యలపై ఆరా తీశారు.

## సామాజిక సేవాసారధులు వాలెంటీర్లు

### -ఎమ్మెల్యే “మేకపాటి”

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** వాలెంటీర్లు ప్రభుత్వం ఏర్పాటుచేసిన సామాజిక సేవావారధులని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని శ్రీధర్‌గార్డెన్స్ కళ్యాణమండపంలో సోమవారం వాలెంటీర్ల అభినందన సమావేశం నిర్వహించారు. తొలుతగా వాలెంటీర్లకు ప్రభుత్వం అందించిన సేవారత్న, సేవామిత్ర, సేవావజ్ర ప్రశంశాపత్రాలను, నగదు పారితోషికాలను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈసందర్భంగా శాసనసభ్యులు మేకపాటి ప్రసంగిస్తూ వాలెంటర్లంటే ముఖ్యమంత్రికి అమిత ఇష్టమని, కరోనా సమయాల్లో కూడా వాలెంటీర్లు ప్రజలకు అందించిన సేవలు అమోఘమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు అనేక సంక్షేమపథకాలు అమలుచేయగా వాలెంటీర్లు అర్హులందరినీ గుర్తించి వారిచేత దరఖాస్తులు ఇళ్ళవద్దనే పూర్తిచేయించి ఆఫలాలను అందేలా చేశారని ఆయన కొనియాడారు. సామాజికసేవలో ఉన్న వాలెంటీర్లను సన్మానించుకొని అభినందించడం అత్యంత సంతోషదాయకంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో సేవలందించాలని, ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలందించాలని ముఖ్యమంత్రి వాలెంటరీ వ్యవస్థ ఏర్పాటుచేశారని



విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. వాలెంటీర్లు అభివృద్ధి, సంక్షేమం పట్ల తగినంతగా అవగాహన కలిగి ఉంటారని, ప్రభుత్వ పోటీపరిక్షల్లో కూడా వాలెంటీర్లు పాల్గొని తగిన ఉద్యోగావకాశాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో వాలెంటీర్లందరి సహకారంతో ఎంవిఆర్ ఆమోద్ అనే సమస్యల పుస్తకం ఏర్పాటుచేసి అన్ని సమస్యలను తెలుసుకున్నామన్నారు. ఎంవిఆర్ ఆమోద్ విధివిధానాల గురించి విక్రమ్‌రెడ్డి వివరించారు. సభకు అధ్యక్షత వహించిన ఆత్మకూరు మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా

# సామాజిక సేవాసారధులు వాలెంటీర్లు





వేణుగోపాల్‌రెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమంతోపాటు ముఖ్యమంత్రి అనేక సంస్కరణలు తెచ్చారని, అనేక వ్యవస్థలను రూపొందించి అమలుచేశారని, అందులో సచివాలయ, వాలెంటరీ వ్యవస్థలు ప్రధానమైనవన్నారు. ప్రతి 50కుటుంబాలకు ఒక వాలెంటీరును నియమించి ఆ పరిధిలో అర్హులైనవారందరికీ వ్రాలెంటీర్లు ద్వారా పభుత్వ సంక్షేమఫలాలు అందించారన్నారు. సచివాలయ,వాలెంటరీ వ్యవస్థల ద్వారా పాలన ప్రజలకు చేరువైందని, వారి ముంగిటకే చేరిందని , భవిష్యత్తులో కూడా వాలెంటీర్లు ఇదేమాదిరి సామాజిక సేవలందించాలని కేతా వేణుగోపాల్‌రెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల ఎంపిడివోలు, ఇవోపిఆర్‌డిలు, మున్సిపల్ కమీషనర్ ఫజులుల్లా, ఆర్‌ఐ ఖాసిమ్, ఏఎస్‌పేట, అనంతసాగరం మండలాధ్యక్షుడు బోయళ్ళపద్మజారెడ్డి, పెయ్యాల సంపూర్ణమ్మ, ఆత్మకూరు జెడ్పిటిసి మెంబర్ పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, కౌన్సిలర్లు చెరుకూరు కామాక్షయ్యనాయుడు, మొలబంటి రాజశేఖర్, కొప్పోలు రమాదేవి, షేక్ మహబూబ్‌బాషా, పుచ్చలపల్లి రాధిక, వైసిపి నాయకులు ఇందూరు వెంకటరమణరెడ్డి, సయ్యద్ జమీర్‌బాషా, కంతాబత్తిన రఘునాధ్‌రెడ్డి, పులిమి రమేష్‌రెడ్డి, వైసిపి యువజనవిభాగం జిల్లా ప్రధానకార్యదర్శి నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, పలువురు నాయకులు, అధికారులు, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ వాలంటీర్లకు ఘనసత్కారం





**గ్రామ వాలంటీర్లకు సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర పురస్కారాలను అందించిన యంపీ ఆదాల**

**నెల్లూరు రూరల్లో 255 సేవా అవార్డ్స్**

**248 సేవామిత్ర, 5 సేవారత్న, 2 సేవా వజ్ర ప్రోత్సాహకాలను వాలంటీర్లకు అందించిన ఎంపీ ఆదాల**

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్.....** నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని 18 గ్రామ పంచాయతీలలోని సచివాలయాలలో పనిచేస్తున్న వాలంటీర్లను నెల్లూరు నగరంలోని పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఘనంగా సత్కరించారు. సోమవారం సాయంత్రం నెల్లూరు రూరల్ మండల పరిషత్ అధ్యక్షులు బూడిద విజయ్ కుమార్ అధ్యక్షతన వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయ సాధన కోసం ప్రభుత్వం ఇస్తున్న గౌరవ వేతనంతో నిస్వార్ధంగా ప్రజాసేవ అందిస్తున్న వాలంటీర్లను సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర ప్రోత్సాహకాలు, ప్రశంస పత్రాలు అందించి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. నిస్వార్థ ప్రజాసేవ అందిస్తున్న వాలంటీర్లను ఉద్దేశించి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అన్ని పథకాలను వాలంటీర్ల ద్వారా గడపగడపకు అందిస్తున్నారన్నారు. భవిష్యత్తులో వాలంటీర్లకు మంచి మేలు జరిగే కార్యక్రమాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిశీలిస్తున్నారని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. నిత్యం ప్రజలకు అవసరమైన అన్ని అవసరాలను తీరుస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందిస్తున్న వాలంటీర్లు అందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ మండలంలో 255 మంది వాలంటీర్లకు సేవా అవార్డులు రావడం జరిగింది. ఇందులో 248 మంది వాలంటీర్లకు సేవామిత్ర, 5 మంది వాలంటీర్లకు సేవారత్న, ఇద్దరు వాలంటీర్లకు సేవావజ్ర అవార్డులు రావడం జరిగింది. సేవకు గుర్తింపుగా ప్రభుత్వం ప్రకటించిన అవార్డులను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డితో కలిసి నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, ఎన్డీసీసీబీ మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఎంపీపీ బూడిద విజయ్ కుమార్, రూరల్ మండలం జెసిఎస్ అధ్యక్షులు చేరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ పుచ్చలపల్లి రాంప్రసాద్ రెడ్డి, వేమిరెడ్డి అశోక్ రెడ్డి,పులి రాంగోపాల్, గన్నేడి వెంకటేశ్వర్లు నాయుడు(జీవీఎన్), జిల్లా వైఎస్ఆర్సిపి మహిళ అధ్యక్షురాలు మొయిల్లా గౌరీ, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ లక్ష్మీసునంద తదితరులు వాలంటీర్లకు అందించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండలంలోని సర్పంచులు వెంకటసుబ్బారెడ్డి, కేశవులగౌడ్, వెంకటేశ్వర్లు రెడ్డి, ఏఎంసీ డైరెక్ట్ తాటిపర్తి వెంకటేశ్వర్లు రైతులతో పాటు పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచులు, గ్రామ సచివాలయాల సిబ్బంది, అవార్డులు పొందిన వాలంటీర్లు, రూరల్ మండలం వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచితస్థానం కల్పిస్తాం



సాదరంగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై, తనపై నమ్మకంతో వైయస్సార్సీపీలో చేరేందుకు ముందుకు వస్తున్న ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్యతను ఇచ్చి అన్నివిధాల అండగా ఉంటానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, మాజీ ఎన్డిసిసిబి చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి, కార్పొరేటర్లు షేక్ సత్తార్, మొయిల్లా గౌరీ, టీవీఎస్ కమల్, పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య, ఏఎంసి వైస్ చైర్మన్ ఒట్టూరు సుధాకర్ యాదవ్, సిహెచ్ సూరిబాబు, తురక సూరిబాబు, జెసిఎస్ కన్వీనర్ ధారా వంశీ, ముత్తంగి రామయ్య, వడ్డే పార్థసారథి, సతీష్, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడువులోగా అర్జీలను పరిష్కరించాలి

అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వస్తున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా సక్రమంగా పరిష్కా రించాలన్నారు ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సాంబశివారెడ్డి, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజు, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, ఇరిగేషన్ శాఖ ఎస్.ఇ కృష్ణ మోహన్ విద్యుత్ శాఖ %ాజు% విజయన్, %ఐజూ% రామారావు, ఐ.సి.డి.ఎస్.ప్రాజెక్ట్ డైరెక్టర్ హేనా సుజన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పెంచలయ్య, డి సి హెచ్ ఎస్ రమేష్ నాథ్, బీసీ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు వెంకటయ్య, పరిమళ, తదితరులు పాల్గొన్నారు.

## "మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్" - మీ ఓటు భవిష్యత్తును నిర్ణయిస్తుంది: సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**నెల్లూరు,మేజర్‌న్యూస్:** పొదలకూరు పట్టణంలోని బోగోలు కృష్ణారెడ్డి కళ్యాణ మండపంలో సోమవారం మండల టీడీపీ నాయకులు, టీఎన్ఎస్ఎఫ్ , తెలుగు యువత ఆధ్వర్యంలో " మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్" కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి "మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్" కార్యక్రమంలో భాగంగా వివిధ కళాశాలల డిగ్రీ విద్యార్థులతో, మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకోనున్న యువతకు ఓటు పట్ల అవగాహన కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలు ఏపీ ప్రజలకు,ముఖ్యంగా యువతకు ఎంతో ముఖ్యమైనవని తెలిపారు. రాష్ట్రంలో ఒక సైకోతో పోరాడుతున్నామని, రాష్ట్ర భవిష్యత్తు కోసం అందరూ ఈ యాభై రోజులు బాధ్యతాయుతంగా పోరాడాలని పిలుపునిచ్చిన రాజగోపాల్ రెడ్డి జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా నిరుద్యోగులను, ఏపీలోని పరిశ్రమలను, కియా మోటర్స్, అమరరాజా వంటి కంపెనీలను పక్క రాష్ట్రాలకు తరిమేశారన్నారు.రాజధాని లేకుండా చేసి యువత భవిష్యత్తుతో సీ.ఎం జగన్ ఆటలాడుతున్నాడన్న రాజగోపాల్ రెడ్డి దేశంలోనే ప్రధానమైన కృష్ణపట్నం పోర్ట్ లోని కంటైనర్ టెర్మినల్ తమిళనాడు కు పోయేదానికి అనుమతి ఇచ్చిన ఈ ప్రభుత్వం 10 వేల మంది ఉద్యోగుల పొగొట్టింది సీ.ఎం జగన్ మన రాష్ట్ర ప్రయోజనాల కంటే ప్రక్క రాష్ట్రాల ప్రయోజనాలే ముఖ్యంగా పని చేస్తున్నారన్నారు. మొదటిసారి ఓటు వినియోగించుకునే 18 సంవత్సరాల" యువత" కోసం అవగాహన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. త్వరలో యువతతో కలిసి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకునే యువత బాధ్యతగా ఆలోచించి ఓటు వినియోగించుకోవాలని సూచించారు. మీరు వేసే ఓటే మీ భవిష్యత్తును నిర్ణయిస్తుందని నూతన ఓటర్లకు సూచించారు.

## సీఎం జగన్ మోహన్ రెడ్డి ఓడిపోవడం ఖాయం



విడవలూరు మండలం అన్నారెడ్డి పాలెం గ్రామంలో కోవూరు నియోజవర్గం టిడిపి ఇంచార్జ్ దినేష్ రెడ్డి పాల్గొన్నారు సిపిఎం పార్టీ లో నుంచి టిడిపి పార్టీలోకి కండవుల కప్పుకోవడం సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున పార్టీలో చేరడం జరిగింది వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓటమిపాలు చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సీఎం జగన్ మోహన్ రెడ్డి ఓడిపోవడం ఖాయమని చెప్పాడు వచ్చే ఎన్నికల్లో అత్యంత మెజార్టీతో టిడిపి గణ విజయం సాధిస్తుందని ఆయన తెలిపారు పార్టీలో చేరిన వాళ్లు మడపతి మోహన్ రమణయ్య చెన్నయ్య గౌతమ్ సీనయ్య నాని చరణ్ టిడిపి నాయకులు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెముకుల చైతన్య మండల ప్రధాన మాతూరు శ్రీనివాసరెడ్డి బండ్ల సురేష్ కూరగాయని గోపి నవీన్ ప్రదీప్ గ్రామ ప్రజలంతా పాల్గొన్నారు

## పొదలకూరు లో కేంద్ర వైద్య బృందం తనిఖీలు..



**పొదలకూరు మేజర్ న్యూస్..** పొదలకూరు మండలం చాటగొట్ల గ్రామంలో కోళ్లు చనిపోయిన కారణంగా బర్డ్ ఫ్లూ వ్యాధి నిర్ధారణ కొరకు కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ బృందం సోమవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ బృందంలో నేషనల్ సెంటర్ ఫర్ డిసీజెస్ కంట్రోల్ నుంచి డాక్టర్ సుస్మిత సింగల్, లేడీ హార్డింగ్ హాస్పటల్ నుంచి డాక్టర్ గురుమిత్ కౌర్, మౌలానా ఆజాద్ మెడికల్ కాలేజీ కమ్యూనిటీ మెడిసిన్ డాక్టర్ శ్రేయ శర్మ తో కూడిన బృందం చాటగొట్ల పరిసరాలను జల్లెడ పట్టారు. పరిసరాలను పరిశీలించి అక్కడ నివసిస్తున్న వ్యక్తుల నుంచి రక్త నమూనాలను సేకరించారు. ప్రజలు ఎవరు భయపడవద్దని అప్రమత్తతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ మల్లేశ్వరి, జిల్లా సర్వలెన్స్ వైద్యాధికారి భాస్కర్, స్థానిక వైద్యాధికారులు డాక్టర్ నరసింహారావు, కిరణ్ రిషిత, శ్రీ కావ్య, ఆరోగ్య విస్తరణ అధికారి రవికుమార్, ల్యాబ్ టెక్నీషియన్ ముస్తాఫా, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో పూరిల్లు దగ్ధం..

## కట్టుబట్టలతో రోడ్డున పడ్డ కుటుంబం..



**పొదలకూరు మేజర్ న్యూస్..**మండలంలోని అయ్యగారి పాలెం హరిజనవాడకు చెందిన పందిళ్ల మధు, రమణమ్మ ల పూరి గుడిసె ఆదివారం రాత్రి షార్ట్ సర్క్యూట్ తో కాలి బూడిద అయినట్లు గ్రామస్థులు చెప్పుకొచ్చారు. ఇంట్లో సామాగ్రి అంతా కాలిపోయినట్లు అన్నారు. వీరికి ఇద్దరు పిల్లలు వున్నారు. పిల్లల పుస్తకాలు కూడా మంటల్లో కాలి బూడిదయ్యాయని లబోదిబోమంటున్నారు. ఉన్నపళంగా ఇళ్లు కాలిపోవడంతో దిక్కు తోచని స్థితిలో వున్నామంటున్నారు. ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారు. దయగల దాతలు ఆదుకోవలసినదిగా కోరుతున్నారు. కాగా ఈ ఘటనపై అధికారులకు ఎలాంటి సమాచారం లేదు.

# టిట్కో హౌసెస్ మౌలిక వసతులు కోసం స్పందన కార్యక్రమం లో జనసైనికులు



**నెల్లూరు మేజర్ న్యూస్** అల్లిపురం టిట్కో హౌసెస్ వద్ద ఇంకా మౌలిక వసతులు అసంపూర్ణంగానే ఉన్నాయి వైసిపీ ఎలక్షన్ స్టంట్స్ చేస్తుంది అల్లీపురం టడ్కోఇళ్ళ లో నిర్లక్ష్యం వల్ల గత సంవత్సరం ఆగస్టులో ప్రాణాలు కోల్పోయిన బిడ్డే సాక్షి అక్రమంగా జరుగుతున్న సైదాపురం మైనింగ్ ఆపమంటే అన్ని మైనింగ్ మైనింగ్ ఎండీఎల్ లోరెన్యువల్ క్యాన్సల్ చేశారు చిన్న తరహా వ్యాపారస్తులు దీనివల్ల ఇబ్బంది పడుతున్నారు వీటిని గమనించండి అంటూ జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఈరోజు స్పందనలో కలెక్టర్ గారికి ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు గత ప్రభుత్వాలు నిర్మించిన వేలాది టిడ్కో ఇళ్లను కనీస వసతులు కల్పించకుండా మరుగున పడవేసి చోద్యం చూస్తున్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వం... ఉన్నట్టుగా ఉండి పేదల మీద ఏదో ప్రేమ వచ్చినట్లు గత ప్రభుత్వాలు నిర్మించిన టిడ్కో హౌసెస్ పంచుతూ ఎలక్షన్ స్టంట్ లు చేస్తున్నారు ఇప్పటికీ అక్కడ ఆ మౌలిక వసతుల కల్పన అసంపూర్ణమే గత సంవత్సరం ఆగస్టులో కరెంట్ మీటర్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో నేలపై ఉన్న మీటర్ల డోర్ ఓపెన్ చేసి ఉండటంతో ఒక బిడ్డ కరెంట్ షాక్ తో మృతి చెందింది వారికి ఇంకా ఎక్స్గ్రేషియా ఇవ్వలేదు బాధిత కుటుంబాన్ని ఆదుకోండి అదేవిధంగా సైదాపురంలో అక్రమంగా మైనింగ్ జరుగుతుందని ప్రజాప్రతినిధుల పోరాటాలతో ఓవరాల్ గా మొత్తం మైనింగ్ వ్యవస్థనే ఇబ్బంది పెడుతూ ఎండియల్ రెన్యువల్స్ క్యాన్సిల్ చేశారు చిన్న తరహా వ్యాపారస్తులు అనుమతులకు లోబడి చేస్తున్నవారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు 2 లక్షల రూపాయలు ఇస్తే పెద్ద తరహా మైనింగ్ లారీలను వదిలేస్తున్నారు అంటూ ఫిర్యాదు ఉంది దాన్ని పరిశీలించండి అంటూ అని తెలిపారు ఇప్పటికే మైనింగ్ అధికారులు కూడా ఈ విషయం ఫిర్యాదు చేసి ఉన్నాము అని తెలిపారు.

# సంక్షేమ వారసుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,ప్రభుత్వ వారధి వాలంటీరు:మేరిగ మురళీధర్.

**చిట్టమూరు మేజర్ న్యూస్**ప్రజారంజక పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్సంక్షేమ పథకాలకు వారసుడుగా చరిత్ర సృష్టించారని,ప్రభుత్వానికి వారధిగా ప్రతి వాలంటీరు పనిచేస్తున్నారని ఎమ్మెల్సీ,వైకాపా గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మేరిగ మురళీధర్ పేర్కొన్నారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో నిర్వహించిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొన శాలువాలు, పూలమాలలతో సన్మానించి, మెమెంటో,ప్రశంసా పత్రాలను అందజేశారు.చిట్టమూరు మండల పరిధిలో ఉత్తమ వాలంటీర్లుగా ఎంపికైన సేవామిత్ర కల్లూరు మాధవి (తిమ్మారెడ్డి వాగు),సేవారత్న రాయపాటి శ్రీనివాసులు (మెట్టు), అరిగెల బాలకృష్ణ (తిమ్మారెడ్డివాగు), మధనంభేటీ హిందూ (ఈశ్వరువాక), ఎగుముదురి బాబు (మల్లాం-1), నందిమాల కావ్య (గుణపాడు) వాలంటీర్లను అభినందించి మెమెంటు,ప్రశంసా పత్రం,నగదును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలే అండగా,ప్రజలే పొత్తుగా 2024 ఎన్నికలకు సిద్ధమైన వైకాపాను అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి,సీనియర్ నాయకులు కామిరెడ్డి కస్తూరి రెడ్డి, పేటా రాజారెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు మేరిగల మధుసూదన్ యాదవ్,జడ్పిటిసి చిప్పల వెంకటయ్య,చిల్లకూరు కోదండరామిరెడ్డి,మండల పరిషత్ ఉపాధ్యక్షులు బద్దిగ వెంకట రమణయ్య,జగదీష్ రెడ్డి,గజేంద్ర రెడ్డి,చిల్లమూరు సర్పంచ్ విజియల్ రెడ్డి,ఈశ్వరువాక సచివాలయ కన్వీనర్ పుట్ట బాబు నాయకులు, అధికారులు పలువురు పాల్గొన్నారు.



# ఫ్యాన్ రెక్కలు విరగగొట్టడానికి ప్రజల సిద్ధం : సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### "నా మనుషులు..నా మండలం" అంటూ కాకాణి చెప్పే గారడి మాటలు ప్రజలు నమ్మడం లేదు

### మంత్రి కాకాణి ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని లేదంటే రంగుపడుద్దన్నారు

### మరో రెండు నెలల్లో సర్వేపల్లికి పట్టిన దరిద్రం వదులుతుందన్నారు



పొదలకూరు : ఫ్యాన్ రెక్కలు విరగగొట్టడానికి, వైసీపీని మూల కూర్చోపెట్టానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం పొదలకూరు మేజర్ పంచాయతీ పరిధిలోని లింగంపల్లి, ఎస్సీ కాలనీలో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని జన సేన నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడు,వాణీ భవాని తో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. లింగంపల్లి యూత్ దేగా .యశ్వంత్, బోగోలు. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పూల వర్షం కురిపించారు.అనంతరం పొదలకూరయ మాజీ సర్పంచ్ గోసు శ్యామలమ్మ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పొదలకూరు మండలానికి చెప్పుకోదగిన శాశ్వత పనులు పట్టుమని పది కూడా చేయలేదని మంత్రి కాకాణి ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారన్నారు. సోమిరెడ్డి ప్రారంభించిన మెగా వాటర్ ప్లాంట్, దేగపూడి -బండేపల్లి కాలువ, కండలేరు లిఫ్ట్ ను మంత్రి కాకాణి ఆపారని విమర్శించారు.మంత్రి కాకాణి టోల్ గేట్ పేరుతో అక్రమ వసూళ్ళు, అసమర్థత వల్లనే కృష్ణపట్నం కంటైనర్ టెర్మినల్ పక్క రాష్ట్రానికి పోయిందన్నారు. సర్వేపల్లి గ్రావెల్ మాఫియాకి కాకాణి లీడర్ అని, ఈ రెండేళ్ళలోనే కోట్లు రూపాయలు దోచుకున్నారన్నారు. మరో రెండు నెలల్లో సర్వేపల్లి కి పట్టిన మంత్రి కాకాణి అనే దరిద్రం వదులుతుందన్నారు. టిడిపి నాయకులను, కార్యకర్తలను పలు ఇబ్బందులకు గురిచేస్తున్న కాకాణి ఒళ్ళు దగ్గర పెట్టుకొని మసులుకోవాలని లేదంటే రంగుపడుద్దన్నారు. ఓటమి పాలై తిరిగి హైదరాబాదులో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మంత్రి సిద్దంగా ఉన్నారన్నారు. జనసేన సర్వేపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ జనసేన - టిడిపి ప్రభుత్వం రాబోవు ఎన్నికల్లో 165 నియోజకవర్గాల్లో విజయం సాధిస్తుందన్నారు. మంత్రి కాకాని గోవర్ధన రెడ్డి తండ్రి కాకాణి రమణారెడ్డి ఈ రాష్ట్రానికి, ఈ మండలానికి ఏం చేశారని స్వాతంత్ర్య సమరమోధునిలాగా రెండు విగ్రహాలు పెట్టారని,అది వారికే తెలియాలాన్నారు. 2019లో ఒక్క ఛాన్స్ అని, జగన్ ని చూసి ఓటెయ్యండి అని చెప్పుకొని తిరిగిన మంత్రి కాకాణి, రాబోవు ఎన్నికల్లో సీ.ఎం జగన్ ని, వైసీపీ ని ప్రజలు ఆదరించరని తెలుసుకొని, కొత్త రాగం అందుకొని " ఇది నా సొంత మండలం.. నేను మీ మనిషిని , మీ ఇంటి బిడ్డని" అంటూ స్వరం మార్చారన్నారు. కాకాణికి ఇప్పటికే తన ఓటమి అర్థం అయిపోయిందని అందుకే గారడీ విద్యను ప్రదర్శిస్తున్నారు. రాబోవు ఎన్నికల్లో టిడిపి - జనసేన నేతలను అఖండ మేజార్టీతో ఆశీర్వాదించాలన్నారు.ఈ కార్యక్రమం లో ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తలచీరు. మస్తాన్ బాబు ,బొద్దులూరి మల్లికార్జున్ నాయుడు ,పులిపాటి. వెంకటరత్నం నాయుడు, దేవినేని శరత్ ,చిరంజీవి, దేగా.యశ్వంత్ రెడ్డి, బోగోలు.భాస్కర్ రెడ్డి, కలిచేటి ప్రభాకర్ రెడ్డి, బక్కయ్య నాయుడు, , పార్థ సారధి, జమీర్, కసిరెడ్డి.సుజిత్ టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షులు కలగట్ల సందీప్, కరియావుల.శ్రీనివాసులు,అజయ్ రెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ జడపల్లి సూర్య, తెలుగు యువత నాయకులు వెన్నపూస రాజశేఖర్ రెడ్డి ,గుదె రామకృష్ణ,సాధం.గిరి, శంకర్ రెడ్డి, ఆదాల.మరళి. వెంపులూరు.రామకృష్ణ గౌడ్, జనార్ధన్ రెడ్డి, గంగొడి.వెంకటేశ్వర్లు,నారప నాయుడు, పిన్నెల.ప్రభాకర్, తాళ్ళపల్లి.వంశీ, సుగుణమ్మ,అరుణ,మస్తానమ్మ, వెంకట రమణయ్య,నవీన్ ,జనసేన బొబ్బేపల్లిఇ తదితరులు పాల్గొన్నారు

## జాతీయలోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి -న్యాయమూర్తి రాజేష్

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో మార్చి9వతేదీన జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తామని, క్లయింట్లు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సీనియర్ సవిల్‌జడ్జి బి.రాజేష్ కోరారు. లోక్‌అదాలత్‌లో ఇరుపక్షాల క్లయింట్లు రాజీమార్గంలో కేసులు పరిష్కరించకోవచ్చని, తద్వారా క్లయింట్లకు వ్యయపయాసలు తగ్గిపోతాయని ఆయన పేర్కొన్నారు. రాజీకి అవకాశం ఉన్న కేసుల్లో క్లయింట్లు ఈ విషయాన్న అవగాహన చేసుకోవాలని, తమ పోలీస్‌స్టేషన్‌లో ముందుగానే సంప్రదించి రాజీమార్గానికి సమ్మతి తెలియజేయాలని, మార్చి9వతేదీ లోక్‌అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవాలని రాజేష్ సూచించారు. క్లయింట్లు తమ కేసులను పరిష్కరించుకునేందుకు లోక్‌అదాలత్ మంచి అవకాశమని, క్లయింట్లు సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తి రాజేష్ సూచించారు.

## తహాశిల్దారును సన్మానించిన "సూరా"



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్**: ఆత్మకూరులో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన తహాశిల్దారు ఎస్.శివనాగిరెడ్డిని సోమవారం స్థానిక 20వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ , ఆత్మకూరు నియోజకవర్గ ప్రవేటు టీచర్స్‌అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు సూరా భాస్కరరెడ్డి ఘనంగా సన్మానించారు. తహాశిల్దారును శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించిన భాస్కరరెడ్డి ఆయనను అభినందించారు. ఆత్మకూరులో ఎన్నికల సందర్భంగా తహాశిల్దారుగా నియమితులుకావడం సంతోషకరమని, విధుల నిర్వహణలో తమవంతుగా సంపూర్ణసహకారమందిస్తామని సూరా పేర్కొన్నారు. పలు రెవిన్యూసమస్యలు పేరుకుపోయి ఉన్నాయని, అనుభవజ్ఞులైన తహాశిల్దారు పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని సూరా కోరారు. తనవంతుగా తగ్ను చర్యలు తీసుకుంటామని తహాశిల్దారు శివనాగిరెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాల పేరెంట్స్‌కమిటీ చైర్మెన్, ఆత్మకూరు నియోజకవర్గ ప్రవేటు టీచర్స్‌అసోసియేషన్ అధ్యక్షుడు ఒంటేరు మల్లికార్నున, సూరా అనుచరులు ఆనంద్, అనంత్, ఖదీర్, సాజిద్ పాల్గొన్నారు.

## డిగ్రీవిద్యార్థులపై కాజీలేయాజమాన్యాల వత్తిడి తగ్గించాలి -ఎస్ఎఫ్ఐ



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** డిగ్రీ చదువుతున్న విద్యార్థులపై ఆయా కాలేజిల యాజమాన్య ఫీజు వత్తిళ్ళను తగ్గించాలని ఆత్మకూరు ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ఎన్.చక్రి కోరారు. ఈమేరకు సోమవారం ఆయన ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయంలో డిటి సంధ్యకు ఒక వినతిపత్రం అందజేశారు. అప్పులు చేసైనా కాలేజి ఫీజులు చెల్లించాలంటూ యాజమాన్యాలు వత్తిడి చేస్తున్నారన్నారు. ఫీజ్‌రీయంబర్స్‌మెంట్ నగదుతో పరిక్షల హాల్‌టిక్కెట్‌కు ముడిపెట్టారని ఆయన ఆరోపించారు. హాల్‌టిక్కెట్లు ఇవ్వకుండా వేధిస్తున్నారని, అలాంటి కళాశాలల నిర్వాహకులపై తగు చర్యలు తీసుకోవాలని చక్రి తదితరులు డిమాండ్ చేశారు. జగనన్నవిద్యాదీవెన బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించనందునే ఈ అవస్థలు ఏర్పడ్డాయని చక్రి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పలువురు ఎస్ఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు సాంకేతిక విద్యకే ప్రాధాన్యం -ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** భవిష్యత్తులో సాంకేతిక విద్యకే అత్యంత ప్రాధాన్యత ఉంటుందని, నైపుణ్యాలతో కూడిన సాంకేతిక విద్య అందరికీ ఆవశ్యకమని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజిలో 8,9,10తరగతుల విద్యార్థులకు ఏర్పాటుచేసిన "టెక్‌ఫెయిర్"ను ఎమ్మెల్యే ప్రారంభించారు. విద్యార్థులు తయారుచేసిన అనేక నమూనాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులు ఆ నమూనాల రూపకల్పనగురించి ఎమ్మెల్యేకు వివరించారు. ఈసందర్భంగా విక్రమ్‌రెడ్డి ప్రసంగిస్తూ సాంకేతిక విద్యతో భవిష్యత్తులో మంచి ఉద్యోగావకాశాలుంటాయన్నారు. టెక్‌ఫెయిర్ కార్యక్రమాన్ని అందరు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా ఉజ్వల భవిష్యత్తు పొందాలని ఎమ్మెల్యే కోరారు. ఈకార్యక్రమంలో కాలేజి ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఆత్మకూరు మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, పలువురు వైసిపి నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిమలూరులో నిర్లక్ష్యభవనం

### -నిధులు వృధా

### -స్థల దాతల వ్యధ

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం మహిమలూరులో 17సంవత్సరాలుగా ఓ అర్థాంతర నిర్మాణ భవనం అధికారుల,ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనంగా దర్శనమిస్తోంది. శ్లాబ్ వరకు నిర్మాణం జరిగిన ఈ భవనం వృధాగా ఉండగా భవననిర్మాణానికి స్థలం విరాళంగా సమకూర్చిన దాతలు వ్యధ చెందుతున్నారు. ఆత్మకూరు ప్రాంతంలో అనేక భవనాలు చూస్తుంటే ప్రభుత్వ నిధులకు జవాబుదారీతనం లేదనేందుకు సాక్ష్యాలుగా ఉన్నాయి. మహిమలూరులో పొదుపుమహిళల సౌకర్యార్థం అప్పటి డిఆర్‌డిఏ అధికారులు ఒక డ్వాక్రా భవననిర్మాణం కోసం 1.5లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారు. ఈభవనం నిర్మిస్తే మహిళలు ఏదేని సమావేశాలు జరుపుకోవాలన్నా, అధికారులతో సమీక్షలు నిర్వహించాలన్నా సౌకర్యవంతంగా ఉంటుందని భావించిన ఆగ్రామానికి చెందిన తోట వెంకటశేషయ్య, చంద్రశేఖర్, సుధాకర్, బాబులు తమ తండ్రి దివంగత తోట నాగయ్య జ్ఞాపకార్థంగా 20అంకణాల స్థలం కేటాయించారు. భవననిర్మాణం ప్రారంభించి శ్లాబ్‌లెవల్‌కు పొదుపు మహిళల ఆధ్వర్యంలో పూర్తయింది. అనంతరం నిధుల కొరతతో నిర్మాణం నిలిచిపోయింది. ఇక అంతే నాటినుండి ఎంతగా అరిచిగీపెట్టినా ఈ భవనానికి మోక్షం లభించడం లేదు. చుట్టూరా కంపచెట్లు పెరిగి పోగా తాత్కాలికంగా ఇరుగుపొరుగువారు తమ అవసరాలకు వినియోగించుకుంటున్నారు. ఈభవననిర్మాణం పూర్తిచేసేందుకు నిధులు కేటాయించి వినియోగంలోకి తేవాలని పదేపదే పత్రికలు ఘోషించినా పట్టించుకున్న నాథుడే కరువయ్యారు. గ్రామంలోకి అడుగుపెట్టగానే దర్శనమిచ్చే ఈ భవనం గురించి ప్రజాప్రతినిధులు కానీ, అధికారులు కానీ ఏమాత్రం పట్టించుకున్న దాఖలాలు లేనేలేవు. ఆత్మకూరు ప్రాంతంలో ఇలాంటి భవనాలు అక్కడక్కడా దర్శనమిస్తుంటాయి. సాతానుపల్లి సమీపంలో ఒక పాఠశాల భవనం, కమ్యునిటిహాల్ నిర్మించగా రెండు దశాబ్దాలుగా నిరుపయోగంగానే ఉన్నాయి. పట్టణంలో ఏసిఎస్‌ఆర్‌కాలనీ ప్రాంతంలో ఒక కమ్యునిటిహాల్ అలాగే ఉండగా ఇటీవల సచివాలయానికి తాత్కాలికంగా వినియోగిస్తున్నారు. పాతజంగాలపల్లిలో పాఠశాల లేకుండా భవనం నిర్మించగా ఎలాంటి వినియోగం లేకుండానే శిథిలమైంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మహిమలూరు డ్వాక్రా భవనానికి మోక్షం కల్గించాలని పలువురు గ్రామస్థులు కోరుతున్నారు.

# రోడ్డును విస్తరించి ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలి





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్**: ఆత్మకూరు పట్టణంలోని ప్రధానరహదారిపై సోమశిల రోడ్డు సెంటర్‌నుండి సెయింట్‌మేరీస్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్ వరకు రోడ్డు విస్తరణ గావించి నిత్యం ప్రజలు ఎదుర్కొనే ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని సిపిఎం నాయకులు కోరారు. వారు సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించిన అనంతరం డిటి సంధ్యకు ఒక వినతిపత్రం అందజేశారు. గతంలో పట్టణంలో రోడ్డు విస్తరించి డివైడర్లు, సెంట్రల్‌లైటింగ్ ఏర్పాటుచేసిన సమయంలో కొందరి అభ్యంతరంతో సోమశిలరోడ్డు సెంటర్‌నుండి సెయింట్‌మేరీస్ స్కూల్ వరకు పనులు నిలిచిపోయాయన్నారు. దశాబ్దాలు గడిచిపోతున్నా ఈరోడ్డుకు మోక్షం లేదని, దాంతో ప్రతినిత్యం ఈ రోడ్డుపై వాహనాల రాకపోకలు అధికంగా ఉంటూ ట్రాఫిక్ స్థంభిస్తుంటుందన్నారు. ఈరోడ్డుపనులకు, భూసేకరణకు గతంలో 7.8కోట్ల రూపాయలు యమంజూరుచేశారని, అందులో భూసేకరణకు 2.7కోట్లు కేటాయించగా 10సంవత్సరాలు దాటినా ఈ రోడ్డుకు అతీగతీ లేదని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజల అవస్థలు గమనించి రోడ్డు విస్తరణకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ట్రాఫిక్ నియంత్రణకు పోలీస్‌సిబ్బందిని నియమించాలని కూడా వారు కోరారు. భవిష్యత్తు అవసరాలకనుగుణంగా రోడ్డు విస్తరణకు అంచనాలు వేసి నిధులు కేటాయించాలని, పనులు సత్వరమే జరిగేలా చూడాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో పట్టణ సిపిఎం కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ షేక్ సంధాని, ఆంధ్రప్రదేశ్‌రైతుసంఘం ఆత్మకూరు మండల ప్రధానకార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్, జిల్లా కౌలురైతుసంఘ నాయకుడు గంటా లక్ష్మిపతి, పలువురు సిపిఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**వరదల్లో మమ్మల్ని ఆదుకుంది నారాయణ సారే...!**

**ఈ సారి మా సార్‌ని గెలిపించుకొని తీరుతాం**

**మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

**సతీమణి రమాదేవికి హామీ ఇస్తోన్న ప్రజలు**

**నెల్లూరు నగరం 42వ డివిజన్ లో బాబు షూరిటీ**

**- భవిష్యత్ గ్యారెంటీ**







**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు నగరం 42వ డివిజన్‌లో బాబు షూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి పాల్గొన్నారు. ముందుగా డివిజన్ నాయకులు, కార్యకర్తలు ఆమెకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె...నాయకులు, మహిళలతో కలిసి డివిజన్‌లోని మన్సూర్ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఇంటింటికెళ్లి...నారాయణ చేసిన అభివృద్ధిని తెలియజేస్తూ...రాబోయే ఎన్నికల్లో టీడీపీకి అండగా నిలవాలని ఆమె ప్రజల్ని అభ్యర్థించారు. దీంతో స్థానిక ప్రజలు...నారాయణ సార్ చేసిన అభివృద్ధిని మరచిపోలేదని...ఈ సారి ఖచ్చితంగా టీడీపీకే ఓటు వేసి...మా సార్ ని భారీ మెజారిటీతో గెలిపించుకొని తీరుతామని రమాదేవికి హామీ ఇచ్చారు. అనంతరం పొంగూరు రమాదేవి మీడియాతో మాట్లాడారు. ఏ డివిజన్‌కి వెళ్లినా...ప్రజలు బాగా రిసీవ్ చేసుకుంటున్నారని తెలిపారు. గతంలో వచ్చిన భారీ వర్షాలకు ఈ ప్రాంతమంతా ముంపుకు గురైందని...ఆ సమయంలో మాజీ మంత్రి నారాయణ వచ్చి ఇక్కడే ఉండి మమ్మల్ని ఆదుకున్నారని స్థానికులు నాకు గుర్తు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆయన నెల్లూరు నగరాభివృద్ధికి ఎంతో కృషి చేశారని...సార్‌ని మేము ఎలా మరచిపోతాం...పోయిన సారి ఏదో తప్పు జరిగి పోయింది...ఈ సారి మాత్రం ఆ తప్పు చేయమని...ఖచ్చితంగా మా ఓట్లను నారాయణ సార్‌కే వేసి... గెలిపించుకొని తీరుతామని ప్రజలు చెబుతుండడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. 2024లో తెలుగుదేశం – జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని...వచ్చిన వెంటనే నెల్లూరు సిటీలో పెండింగ్ సమస్యలన్నింటిని పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జ్ జాఫర్ షరీఫ్, డివిజన్ కోఆర్డినేటర్ మైనుద్దీన్, ఇన్ఫలేన్సర్స్ జాఫర్ మోదీన్, ఖలీల్ ,కాలేషా ,జిలాన్, గోవింద్, బూత్ కన్వీనర్ గణేష్,కృష్ణ, ఖలీద్,జానీ బాషా,గౌస్ బాషా,సనవుళ్ళ,జాఫరు (చిచ్చు),బూత్ ఏజెంట్ రెహ ఉద్దీన్, మున్నా, పరిదుద్దీన్, మొహమ్మద్ ముస్తఫా,ఆదిల్,గాయాజ్,గాయజుద్దీన్,మాజహార్, షరీఫ్, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# కె ఎం ఆర్ గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య





**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్.** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎన్ డి సి సి బి డైరెక్టర్ కలికి మాధవ రెడ్డి (కె ఎం ఆర్ ) నెల్లూరు అన్నమయ్య సర్కిల్ గోమతి సెంటర్లో నూతనంగా నిర్మించి, సోమవారం జరిగిన గృహప్రవేశ కార్యక్రమంలో సూళ్లురుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కలికి మాధవ రెడ్డి,కలికి సుధీప్ రెడ్డి దంపతులకు అభినందనలు తెలియజేశారు.ఎమ్మెల్యే కిలివేటి వెంట ఎన్ డి సి సి బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్,నాయుడుపేట ఎంపిపి కురుగొండ ధనలక్ష్మి, సూళ్లూరుపేట ఎంపిపి అనిల్ రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, ఎమ్మెల్యే సంజీవయ్య యువసేన అధ్యక్షులు పోట్లపూడి రాజేష్,మాజీ ఏ ఎం సి డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బైనా మల్లికార్జున్ రెడ్డి, పాదర్తి హరినాధ్ రెడ్డి,వి మునస్వామి నాయుడు, ముత్యాల రెడ్డి,భావన్, గోనుపల్లి గురుమూర్తి, బల్లి కుమార్,వైసిపి కార్యకర్తలు,అభిమానులు ఉన్నారు.

# సంక్షేమం,అభివృద్ధికి పునరంకితమై పని చేస్తాం.





**తెలుగుదేశం పార్టీని**

**ఆదరించండి:గణపర్తి కిషోర్ నాయుడు**

**చంద్రబాబు విజన్ నినాదం కాదు విధానం.**

**ఆక్వా రైతాంగానికి రాయితీలిచ్చింది తెలుగుదేశం పార్టీయే.**

**కోగిలిలో ఇంటింటికి తెలుగుదేశం,బాబు షూరిటీ**

**భవిష్యత్తుకు గ్యారెంటీపై ప్రచారం.**

**చిట్టమూరు మేజర్ న్యూస్** పేదల సంక్షేమం,అభివృద్ధికి పునరంకితమై పనిచేస్తామని 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని తెదేపా చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు కోరారు.సోమవారం చిట్టమూరు మండలం కోగిలిలో పార్టీ మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు ఎస్ కె రషీద్,యువ నాయకులు షేక్ ఖలీల్,మాజీ ఎంపిటిసి ముజ్మీర్, పార్టీ గ్రామ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్,బూత్ కన్వీనర్లు కమతం చెంగయ్య,తీపలపూడి ఉదయ్, స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తెలుగుదేశం,బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీపై ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి,గూడూరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం నిర్వహించి,కర పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు విజన్ నినాదం కాదు విధానమని, యువత భావితరాల భవిష్యత్తుకు, గ్రామాల సమగ్రాభివృద్ధికి పనిచేసిన నాయకుడు చంద్రబాబు అన్నారు. నాడు తెలుగుదేశం పాలనలో ఆక్వా రైతాంగానికి యూనిట్ 1.50 పైసలకే విద్యుత్తును అందించి ఆదుకున్నారన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఆక్వా రైతాంగానికి మరిన్ని సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. మండలంలోని ఆక్వా సాగు చేస్తున్న ప్రాంతాలను ఆక్వా జోన్లుగా ఏర్పాటుచేసి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు.రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయకత్వాన్ని బలపరిచి,ఆదరించి గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుంపర్ల చిన్నారావు,నియోజక వర్గ బీసీ సేల్ ప్రధాన కార్యదర్శి గుండుబోయిన కస్తురయ్య,సర్పంచ్ రాజేష్ రెడ్డి,మండల కార్యదర్శి ఆరూరు గిరిబాబు నాయుడు, యువత అధ్యక్షులు దొడ్డగ వెంకటరమణ,జిల్లా ఎస్సీ,బీసీ సెల్ కార్యదర్శులు గుంపర్ల శీనయ్య, చిగూరువాడ మురళిదర్,కల్లూరు మణి,బల్లి ఉదయ్,గణపతి,కావలి సునీల్,హరిలతో పాటు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తునపాల్గొన్నారు.

# డీఎస్పీని కలసి శుభాకాంక్షలు తెలిపిన వైఎస్సార్సీపీ నాయకులు.



**డీఎస్పీని కలసి శుభాకాంక్షలు**

**తెలిపిన వైఎస్సార్సీపీ నాయకులు.**

**నాయుడుపేట (మేజర్ న్యూస్):** ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయుడుపేట లోని డిఎస్పీ కార్యాలయంలో డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డిని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి మొదలగువారు కలసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు నాయుడుపేట డిఎస్పి కార్యాలయ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఆకాంక్షించారు.

# మహిళా సాధికారాతే జగన్ లక్ష్యం.





### -సమస్వయకర్త మేకపాటి

**ఉదయగిరిమేజర్ న్యూస్.** మహిళా సాధికారాతే ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి లక్ష్యం అని నియోజకవర్గం సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణం లోని దిలర్భవి విధి, షబ్బీర్ కాలనీ దేవాలల్ గడ్డ తుఫాన్ నగర్ తదితర ప్రాంతాల్లో రచ్చ బండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దిలార్ భావి విధి లో గల చెక్క నగిషి కేద్రంలో మహిళలతో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి మహిళల అభివృద్ధికి ఎంతో తోడ్పాటును ఇచ్చారన్నారు దిశా చట్టాన్ని తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు ముస్లిం మహిళల విద్య అభివృద్ధి కోసం షాది టోపాలో పదవ తరగతి కనీస విద్యార్హత ప్రవేశపెట్టారని గుర్తు చేశారు తన అందిస్తానని తెలిపారు.ఉదయగిరి నియోజకవర్గంలో తన దృష్టికి వచ్చిన ప్రజాస మ స్యలు వెంటనే పరిష్కరిం చేందుకు కృషి చేస్తునానన్నారు ఆయన ఈసందర్భంగా ఆ యాప్రాంత వాసులు పలుసమస్యలు ఆయన దృష్టికి తెచ్చారు. దీంతో ఆయన స్పందించి సమస్యలు వరిస్కరిం చడం తోపాటు, అధికారుల ద్వారా పరిష్కరించేసమస్యలు త్వరితగతిన పరిష్కరించేలా చర్యలుతీసుకుం టానని హామీ ఇచ్చారు.ప్రభుత్వం ప్రజాసమస్యలను ప్రజాప్రతినిదులుగ్రామాల్లో వారివద్దకు వెళ్లి తెలుసుకుని పరిష్కరించేందకే రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తున్నదన్నారు. మామేకపాటి సోదరుల కుటుంబాలు సుమారు 40ఏళ్లకు పైగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోవుండి వారితో మమేకమైవున్నామన్నారు..అన్నగారు మేకపాటి రాజమోహన్ రెడ్డి ఈ ప్రాంతంలో ప్రజలకు విద్యఅవసరమని ప్రాథమిక పాఠశాలలస్థాయినుండి డిగ్రీ, ఇంజనీరింగ్, వ్యవసాయకళాశాలల ఏర్పాటుకు ఎంతోకృషి చేశారని ఆవిషయం ప్రజలు గమనించాలన్నారు. తామకుటుంబం ప్రజలకు అందుబాటులో వుండివారికి అండగా వుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీవీ మండల కన్వీసర్ గానుగపెంటపల్లి,ఓబుర్రెడ్డి, జడ్పీకో ఆప్షన్ సభ్యులుగాజుల, తాజుద్దీన్, జేసీఎస్ కన్వీనర్ కె. కృష్ణారెడ్డి, నాయకులు అక్కి భాస్కరరెడ్డి, జి.తిరుపతి, జి.శ్రీనివాసుల రెడ్డి, ఎండి. కరీం, దస్తగిరి అహ్మద్ జి.వెంగళరెడ్డి, , దర్వీష్, ఎన్.ప్రసాద్, డి.చెన్నయ్య, జబ్బర్ మండల కో ఆప్షన్ సభ్యులు సుభాని జాబి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ పై దాడి పిరికిపంద చర్య

**జర్నలిస్ట్ పై వైసీపీ రౌడీ మూకల దాడి దుర్మార్గం**

**జగన్ సభలకు ఆయన కూలీ,నీలి మీడియా తప్ప మిగతా మీడియా రకూడదు**

**జగన్ పాలన పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన వేలూరు మండల యువ నాయకులు వేలూరు కళ్యాణ్ రెడ్డి**



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్యానికి మూల స్థంభమైన మీడియాని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మెహన్ రెడ్డి కక్షతో కూలకొడుతున్నారని పెళ్లకూరు మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వేలూరు కళ్యాణ్ రెడ్డి మండిపడ్డారు.అనంతపురం జిల్లాలోని రాప్తాడులో జరిగిన సిద్ధం సభలో మీడియా ప్రతినిధులపై వైసీపీ రౌడీ మూకలు దాడి దుర్మార్గం అని ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలోని శిరసనంబేడు గ్రామం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సియం సభలో వీడియో కవరేజ్ కి వెళ్లిన ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ కృష్ణపై దాడి చేయడం ఏంటని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.సియం జగన్ సభలకు ఆయన కూలీ,నీలి మీడియాలు తప్ప మిగతా మీడియాలు రాకూడద అని మండిపడ్డారు.జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక జర్నలిస్ట్ పై దాడులు నికృత్యామయ్యాయని వారు తెలిపారు.వైసీపీ పాలన వైఫల్యాలు, వైసీపీ నేతల అవినీతిని వెలికితీసిన వారిపై కక్ష సాధిస్తున్నారని వారు పేర్కొన్నారు.రాప్తాడు ఘటనలో నిందుతులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.భవిష్యత్ లో ఇలాంటివి పునావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.దాడికి పాల్పడిన నిందుతులపై కేసు నమోదు చేసి నిష్పక్షపాతంగా విచారణ చేసి అరెస్ట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# జీ.ఐ.ఎస్. సర్వే పనులు పూర్తి చేయాలి



**విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ విజయన్**

**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** జిల్లాలో జి.ఐ.ఎస్. సర్వే పనులు ఇంకా పూర్తికాలేదని ఇప్పటికే పదే పదే చెప్పామని ఇంకా కొన్ని సెక్షన్స్ పూర్తిచేయలేదని, వారు వెంటనే ఈ వారం లోపల వాటిని పూర్తిచేయాలని విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ విజయన్ సూచించారు. నెల్లూరు నగరంలోని విద్యుత్ భవన్ లో జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్ మరియు అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ తో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గా ఎస్.ఈ. మాట్లాడుతూ వరికుంటపాడు, కొండాపురం, జలదంకి, కలిగిరి, రాపురు,ఓజిలి మరియు కావలి రూరల్స్ సెక్షన్స్ వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. రాబోవు పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగబోవు పరీక్షాకేంద్రాలలో నిరవధిక విద్యుత్ ను అందించాలని తెలిపారు. ఎటువంటి ఎల్.సి.లు కూడ తీసుకోవద్దని తెలిపారు. 33 కె.వి.మరియు 11 కె.వి. లైన్లలో పెట్రోలింగ్ పూర్తి చేయాలని తెలిపారు, సిబ్బంది సమస్యలను గుర్తించి ముందస్తుగా మరమ్మత్తులు చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి గారు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ శేషాద్రి బాలచంద్ర తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రతా వారోత్సవాల్లో రక్తదానం

**గూడూరు, మేజర్న్యూస్** రోడ్డు భద్రతా వారోత్సవవాల్లో భాగంగా రవాణాశాఖ ఆద్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వాహనాలు నడిపే సమయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా పలువురు డ్రైవర్లు, రవాణాశాఖ సిబ్బంది, ఆర్టీసి సిబ్బంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ(మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్), ఆర్టీసి డిఎం, ఆటో డ్రైవర్లు, ఆర్టీసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.రోడ్డు భద్రతావారోత్సవాల్లో రక్తదానం

గూడూరు, మేజర్న్యూస్

రోడ్డు భద్రతా వారోత్సవవాల్లో భాగంగా రవాణాశాఖ ఆద్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వాహనాలు నడిపే సమయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా పలువురు డ్రైవర్లు, రవాణాశాఖ సిబ్బంది, ఆర్టీసి సిబ్బంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ(మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్), ఆర్టీసి డిఎం, ఆటో డ్రైవర్లు, ఆర్టీసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు భద్రతావారోత్సవాల్లో రక్తదానం



**గూడూరు, మేజర్న్యూస్** రోడ్డు భద్రతా వారోత్సవవాల్లో భాగంగా రవాణాశాఖ ఆద్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వాహనాలు నడిపే సమయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా పలువురు డ్రైవర్లు, రవాణాశాఖ సిబ్బంది, ఆర్టీసి సిబ్బంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ(మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్), ఆర్టీసి డిఎం, ఆటో డ్రైవర్లు, ఆర్టీసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఫ్యాక్టరీ నుండి రావాల్సిన బాకాయిలను ఇప్పించండి.

### కలెక్టర్ కు వినతి పత్రం.



**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్** .గూడూరు మండల పరిధిలోని మంగళ పూరు పంచాయతీ పరిధిలో ఉన్న కలర్ షైన్ కోటెడ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పంచాయతీ కి కట్టవలసిన ఆస్తి పన్ను 62,33,350 రూపాయల బకాయిని ఇప్పించాలని గూడూరు ఎంపిపి గురవయ్య పేర్కొన్నారు.సోమవారం గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా కి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళ పూరు పంచాయతీకి రావాల్సిన బకాయిలను కలర్ షైన్ కోటెడ్ కంపెనీ కట్టకుండా గ్రామ పంచాయతీ అధికారులను తప్పు దోవ పట్టిస్తున్నారు అని పేర్కొన్నారు. కోర్టు ఆదేశాలను సైతం దిక్కరిస్తూన్నరు అని , పేర్కొన్నారు. పంచాయితీ కి కట్టవలసిన బకాయిలను కట్టించాలని కలెక్టర్ కి విన్నవించారు.

# ఈవీఎంలు వద్దు బ్యాలెట్ పేపర్ అమలు చేయాలి




### - భారత లౌకిక రాజ్యాంగ పరిరక్షణ ఐక్యవేదిక డిమాండ్

**గూడూరు, మేజర్‌న్యూస్** ఈవీఎంలు వద్దు బ్యాలెట్ పేపరే ముద్దు అంటూ భారత లౌకిక రాజ్యాంగ పరిరక్షణ ఐక్య వేదిక సభ్యులు సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక సమన్వయ కర్త షేక్ జమాలుల్లా మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రజలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం) లపై సందేహాలు ఉన్నాయన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, పట్టణ కార్యదర్శి సీహెచ్ ప్రభాకర్, షేక్ కాలేషాలు మాట్లాడుతూ బీజేపీ ఈవీఎంల టాంపరింగ్ చేస్తోందని అనేక మంది మేధావులు దేశ వ్యాప్తంగా విమర్శిస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బ్యాలెట్ పద్దతిలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్ష, ఉపాధ్యక్షులు డేగా రవి రాఘవేంద్ర, వేగూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ టెక్నాలజీ ఎంతో అభివృద్ధి సాధించిన ప్రస్తుత హైటెక్ యుగంలో దేనినైనా తారుమారు చేసే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లక్ష్మీషా కు వినతిపత్రం సమర్పించారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి శశి కుమార్, రైతు సంఘం నాయకులు సీవీఆర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంటమడుగు వెంకట సుబ్బరాజు, మాజీ అట్రాసిటీ కమిటీ సభ్యులు అరవ పార్వతయ్య, రజక సంఘం రాష్ట్ర నాయకులు ఎల్వీ సుబ్బయ్య, షేక్ రఫీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పత్రిక ఫోటోగ్రాఫర్ దాడి హేయమైన చర్య

### - నిందితులను శిక్షించాలి




**గూడూరు, మేజర్‌న్యూస్** అనంతపురం జిల్లా రాప్తాడులో పత్రిక ఫోటోగ్రాఫర్‌పై దాడి అమానుషం అంటూ దాడిని ఖండించిన జర్నలిస్ట్ సంఘాలు నిరసన చేపట్టాయి. గూడూరు పట్టణంలో ర్యాలీ చేసిన ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, వైసీపీ నాయకులకు మంచి బుద్ది ప్రసాధించండి అంటూ వినతి పత్రం ఇచ్చారు. గూడూరు డివిజన్ ప్రింట్ %డ%ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు. జర్నలిస్టులపై భౌతిక దాడులు అరికట్టాలని నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. మేమున్నాం అంటూ జర్నలిస్ట్ సంఘాల ఆందోళనకు టీడీపీ, బీజేపీ,సిపిఐ నాయకులు, విద్యార్థి సంఘాలు మద్దతు తెలిపారు. టీఎన్ ఎస్ ఎఫ్, బీజేవైఎం విద్యార్థి సంఘాలు ప్రతినిధులు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వెంటనే స్పందించి ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై దాడి చేసిన వైసీపీ నాయకులను గుర్తించి, కఠినంగా శిక్షించే వరకు తమ పోరాటం ఆగదని, అందుకోసం దేనికైనా సిద్ధం అని తెలిపిన గూడూరు డివిజన్ ప్రింట్ %డ%ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు సంఘీభావం తెలిపారు.

# ఆల్ ఇండియా ఏక్తా యాంటీ కరప్షన్ కార్యవర్గ సమావేశం



**నెల్లూరు సిటీ మేజర్ న్యూస్** ఏక్తా యాంటీ కరప్షన్ ఆల్ ఇండియా కార్యవర్గ సమావేశం ఆల్ ఇండియా చీఫ్ జనరల్ సెక్రెటరీ కె.అబ్దుల్ రెహమాన్, ఆల్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ పరమాన్ సిద్ధిక్ లా అధ్యక్షతన ఢిల్లీలోని ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో కె.అబ్దుల్ రెహమాన్ భవిష్యత్ కార్యాచరణ లో భాగంగా పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యవర్గ సమావేశంలో నెల్లూరు జిల్లా అధ్యక్షులు, తమిళనాడు రాష్ట్ర ఇంచార్జ్ షేక్ మహబూబ్ బాషా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రఫీ పలు రాష్ట్రాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ నాలుగవ రోజు స్పెషల్ క్యాంపులో భాగంగా కంటేపల్లిలో జలవనరులు నిర్వహణ అవగాహన ర్యాలీ






**నెల్లూరు,మేజర్‌న్యూస్:**విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం, జాతీయ సేవా పథకం యూనిట్– 2 ఆధ్వర్యంలో వెంకటాచలం మండలం కంటే పల్లి గ్రామపంచాయతీ నందు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ అవగాహన ర్యాలీని కంటేపల్లి గ్రామపంచాయతీ ప్రాథమిక పాఠశాల అసిస్టెంట్ హెడ్మాస్టర్ ఎం. శ్రీధర్ గారిచే ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ పర్యావరణం, విద్య, ఆరోగ్యం, బాలికల విద్య, బాల్యవివాహాలు, బాల కార్మిక సమస్య ,నీటి పొదుపు వంటి పలు అంశాలపై నినాదాలు చేస్తూ గ్రామంలోని అన్ని వీధుల్లో, ఇంటి ఇంటి కి వెళ్లి అవగాహనను కల్పించడం జరిగింది. అనంతరం పాఠశాల విద్యార్థులకి వ్యక్తిగత పరిశుభ్రతను ఎలా పాటించాలని అంశాల పై వీడియో రూపంలో తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కే సునీత పర్యవేక్షిస్తూ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. తదుపరి స్కూలు ప్రాగణములో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమము లో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్, సోషల్ వర్క్ అధ్యాపకులు డాక్టర్ బి.వి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## నారాయణ లో ప్రాంగణ ఎంపికలు.



**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.**గూడూరు పట్టణ పరిధిలోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో "ట్రైఫెక్టా" సంస్థ ప్రాంగణ ఎంపికలు నిర్వహించిందని కళాశాల మేనేజ్మెంట్ సెక్రటరీ వినయ్ కుమార్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఎంబీఏ, సివిల్ ఇంజనీరింగ్ అభ్యర్థులకు వార్షిక వేతనం కింద 3.0 లక్షల రూపాయలు లభిస్తుందని ఆయన తెలిపారు.ఈసందర్భంగా
ఆయన మాట్లాడుతూ 200 మంది విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో పాల్గొన్నారని తెలిపారు .20 మంది విద్యార్థులు కైనారు అని తెలిపారు.విద్యార్థులకు వివిధ రకాల సర్టిఫికేషన్ కోర్సెస్ లో ట్రైనింగ్, నైపుణ్యాల ను గురించి వివరించడం జరిగింది.అనంతరం ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో కలశాల వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా ప్రారంభమైన రోబోటిక్ కార్ పార్కు యూనిట్.



**నెల్లూరు మేజర్ న్యూస్:**దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా అధునాతనమైన రోబోటిక్ కార్ పార్కు యూనిట్ ను నెల్లూరు కిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం వారు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్ చైర్మన్, డాక్టర్ బొల్లినేని భాస్కర్ రావు, మాట్లాడుతూ రోబోటిక్ కార్ పార్కు యూనిట్ ను స్థాపించుటకు ఎంతో ఖర్చు అయినప్పటికీ, పేషెంట్లు, అటెండర్లు యొక్క కార్ పార్కింగ్ సమస్యలు పరిష్కరించుట కొరకై ఈ అత్యధిక యూనిట్ ను ప్రారంభించమని తెలిపారు. ఈ పార్కింగ్ నందు 91 కార్లను పార్కింగ్ చేసుకునే విధంగా నిర్మించమన్నారు. ఈ పార్కింగ్ పూర్తిగా రోబోటిక్ సహాయంతోనే పనిచేస్తుందన్నారు. కార్ లోపలికి తీసుకుపోవడం, పార్కింగ్ చేయడం, బయటకు తీసుకురావడం రోబోటిక్ ద్వారానే జరుగుతుందని పేర్కొన్నారు. గత 23 సంవత్సరాలుగా నెల్లూరు, పరిసర జిల్లాల ప్రజలకు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన, వైద్య సేవలను, నూతన పరికరాలను అందుబాటులోకి తీసుకొని వచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్స్ బొల్లినేని క్రిష్ణయ్య, బొల్లినేని శీనయ్య,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి. గిరినాయుడు కిమ్స్ హాస్పిటల్ వైద్య బృందం, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేడ్కర్ విగ్రహం వద్ద నల్ల రిబ్బన్ లతో టీడీపీ నేతలు నిరసన.



**బోగోలు మేజర్ న్యూస్:–**బోగోలు మండలం అంబేడ్కర్ విగ్రహం వద్ద టీడిపి నాయకులు నల్ల రిబ్బన్ లతో నిరసన వ్యక్తం చేశారు.ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ పై వైసీపీ నేతలు దాడిచేడాని తీవ్రంగా ఖండించారు.బోగోలు మండల టీడీపీ కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు అన్నారు. ఈ విషయమై దాడి చేసిన వారిని చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ నేతలు సుధీర్ బాబు, పిచ్చయ్య, శ్యామ్, విజయ్ కుమార్, భాషా తదితరులు ఉన్నారు.

# నృత్య కళానిలయమును ప్రారంభించిన రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యే రామిరెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో సంయుక్త సేవా సంస్థ నృత్య కళానిలయమును సోమవారం రాజ్యసభ సభ్యులు మీద మస్తాన్రావు కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ , సంస్థకు నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని రాజ్యసభ సభ్యులు మస్తాన్రావు ,ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలిపారు. అనంతరం నృత్య ప్రదర్శన చేసి అలరించిన చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు మరియు సంయుక్త సేవా సంస్థ కమిటీ పాల్గొన్నారు.

# తెలుగుదేశం ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న అతిరథ మహారధులు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ మాలే పార్టీ సుబ్బానాయుడు అధ్యక్షతన సోమవారం సాయంకాలం బృందావనం హౌసింగ్ కాలనీ కళ్యాణమండపంలో కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల ఆత్మీయ సమావేశం పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అతిరథమహారధులు హాజరయ్యారు. అనంతరం మొదటిగా టిడిపి మాజీ నియోజకవర్గ ఇన్చార్జ్ పార్టీ మలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ కావలి తెలుగుదేశం పార్టీ నియోజకవ వర్గ ఇన్చార్జ్ కావ్య కృష్ణారెడ్డిని ప్రతి ఒక్క నాయకులకు, కార్యకర్తలకు పరిచయం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, గత 2019లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక అవకాశం ఇవ్వాలని చెప్పి రాష్ట్ర ప్రజలను మోసం చేశారని ఓటేసి ఎంతో నష్టపోయారని తెలిపారు. మన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం ప్రజలకు పోరాడుతున్న వ్యక్తిని గెలిపించాలి. అలాగే కావలి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ నాయకులు కావ్య కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి, చంద్రబాబునాయుడుకి కానుక ఇవ్వాలని సభ ముఖంగా ప్రతి ఒక్క నాయకుడు తెలియజేశారు. అనంతరం కార్యకర్తలు హర్షధ్వానాల మధ్య ఈ కార్యక్రమం అధిక సంఖ్యలో కావలి నియోజకవర్గ కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# ఏపీ జెఏసి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో ఏపీ జెఏసి ఆధ్వర్యంలో సోమవారం బ్లాక్ రిబ్బను ధరించి నిరసన తెలియజేశారు. అనంతరం కావలి మున్సిపాలిటీ కార్యాలయం నందు ఏపీ చేసి చైర్మన్ శివకుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ జెఏసి చైర్మన్ మాట్లాడుతూ 20వ తేదీ మంగళవారం నాడు చలో నెల్లూరుకు ఉద్యోగులు పిలుపునివ్వడం జరిగిందని, నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద తమ డిమాండ్లపై మహా ధర్నా నిర్వహిస్తున్నామని కావున ఉద్యోగులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని తమ నిరసన గళాన్ని వినిపించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమం లో మున్సిపల్ కార్యాలయం సభ్యులు ప్రమీల, మాల్యాద్రి ,రాజశేఖర్ పద్మజ ,రఫీ తదితరులు పాల్గొన్నారు.



# ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధం - మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజన్ న్యూస్** రానున్న ఎన్నికల్లో ఫ్యాను రెక్కలు విరిసేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు.సోమవారంనాయుడుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎవరిది అభివృద్ధి పాలన,ఎవరిది విధ్వంస పాలనో ప్రజలకు తెలుసన్నారు. బూటకపు ప్రసంగాలు మాని, దమ్ముంటే వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు రావాలన్నారు. ఎవరి పాలన స్వర్ణ యుగమో, ఎవరి పాలన రాతియుగమో తేల్చుకుందామని సవాల్ విసిరారు. రాష్ట్ర అభివృద్ధిపై చర్చించేందుకు వైసిపి నాయకులకు దమ్ముందా అని ప్రశ్నించారు. జగన్ సిద్ధం అని సభలు పెడుతూ అశుద్ధం మాటలు చెబుతున్నాడని విమర్శించారు.2019 ప్రజలు ఇచ్చిన ఒక్క ఛాన్సే జగన్ కు రాజకీయంగా చివరి ఛాన్స్ అన్నారు. ఓటమి భయంతో బదిలీలు అంటూ 77 మందిని జగన్ మడత పెట్టాడని, మిగిలిన వాళ్ళను 50 రోజుల్లో ప్రజలు మడత పెడతారని తెలియజేశారు. పది రూపాయలు ఇచ్చి, వంద రూపాయలు దోసుకున్న జగన్ అభివృద్ధి గురించి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఏ మూలనా అభివృద్ధి కనిపించకపోగా, ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో విధ్వంసం కనిపిస్తుందన్నారు. అధికార దుర్వినియోగం చేస్తూ వందల కోట్లు ఖర్చుపెట్టి సిద్ధం సభలు నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు. జగన్ నోటి నుండి వచ్చేవి అన్నీ అసత్యాలు,బూటకపు ప్రసంగాలు, తప్పుడు ప్రచారాలు మాత్రమే అన్నారు. దేశంలోనే అత్యధిక ధనిక ముఖ్యమంత్రి గా మారిన జగన్ కు పేదల జీవితాలు గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. అన్ని వర్గాలను మోసం చేసిన జగన్ సామాజిక ద్రోహి అని తెలిపారు.రాయలసీమలోని 52 నియోజకవర్గాల్లో ప్రయాణికులను ఇబ్బంది పెట్టి ఆర్టీసీ, స్కూల్ బస్సులను లాక్కుని బలవంతంగా జనాన్ని రాప్తాడు సభకు



తరలించారని తెలిపారు. రాప్తాడు సభ సక్సెస్ కాకపోవడంతో ప్రెస్టేషన్లో ఉన్న జగన్ వార్తలు కవరేజ్ చేయడానికి వచ్చిన విలేకరులపై రౌడీ గ్యాంగ్ తో దాడి చేయించారని తెలిపారు. వచ్చే ఎన్నికలు నిజమైన పెత్తందారు జగన్ కు ఐదు కోట్ల మంది ప్రజలకు మధ్య యుద్ధం అన్నారు.తెలుగుదేశం పార్టీ తెచ్చిన 120 సంక్షేమ పథకాలను జగన్ రద్దు చేశారనిఅన్నారు. లక్ష కోట్ల రూపాయల ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సబ్ ప్లాన్ నిధులను జగన్ దారి మళ్ళించాడని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం చంద్రబాబు తోనే సాధ్యమవుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించి నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెళ్లకూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య,పార్లమెంట్ కార్యదర్శి శోభన్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రసాద్ నాయుడు, సాయికుమార్,కృష్ణం నాయుడు, వేంపల్లి వెంకటేశ్వర్లు, రాధా నాయుడు,సుబ్రహ్మణ్యం రెడ్డి,కన్నలి వాసు,నాగేందర్ నాయుడు,తిరుపతి పార్లమెంటు మహిళా ఉపాధ్యక్షురాలు చెందేటి సుజాతమ్మ, గుంట మడుగు సుగుణమ్మ, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు బంధిల లక్ష్మి, తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ నియోజకవర్గం బందిలి సాయి ప్రసన్న, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు పెళ్లకూరు గోపాలకృష్ణ పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ పై జరిగిన దాడి ఖండిస్తూ కావలి జర్నలిస్టులు నిరసన ర్యాలీ.




**కావలిమేజర్న్యూస్:** అనంతపురం జిల్లారాప్తాడు నియోజకవర్గం లో వైయస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా ఆంధ్ర జ్యోతి జిల్లా ఫోటోగ్రాఫర్ అక్కడి కార్యక్రమాన్ని చిత్రీకరించుట తో ఆగ్రహించిన వైసిపి నాయకులు కార్యకర్తలు విచక్షణ రహితంగా ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడి చేయడం జరిగింది. దాడికి నిరసనగా సోమవారం కావలి జర్నలిస్టులు స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ర్యాలీగా ఆర్డిఓ ఆఫీస్ కి చేరుకున్నారు. “జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి “అనే నినాదాలతో చేరుకున్నారు అనంతరం ఆర్డిఓ కార్యాలయానికి చేరుకుని వినతి పత్రాన్ని అందించారు. దాడి జరిగిన సంఘటన గురించి వివరించి ప్రభుత్వానికి తెలియజేయాలని జర్నలిస్టులు నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ, జర్నలిస్టులు ఒక ఉద్యోగి మాత్రమేనని యాజమాన్యాలపై దాడులు జరగట్లేదని కానీ స్టింగర్స్ మీదే దాడులు జరుగుతున్నాయని నష్టపోయేది స్టింగర్స్ అని, పొట్టకూటి కోసం వృత్తిలోకి వచ్చిన వారిని ఇలా అమానుషంగా దాడి చేయడం మంచి పద్ధతి కాదని వారు ఖండించారు. కార్యక్రమంలో జర్నలిస్టు పాల్గొన్నారు.

## చేవూరు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కార్యకర్తలసమావేశం



**కావలి మేజర్ న్యూస్:** మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం కావలి పట్టణంలోని అరుంధతి స్కూల్ ప్రాంగణంలో ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి చేవూరి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కావలి నియోజకవర్గం అధ్యక్షులు ఐ మహేష్ అధ్యక్ష అధ్యక్షతన ప్రారంభించారు. సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం మందకృష్ణ మాదిగ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఫిబ్రవరి 26వ తేదీన జిల్లా సమీక్ష సమావేశంలో కావలికి విచ్చేసిన సందర్భంగా జిల్లా స్థాయి ముఖ్య నాయకులు పాల్గొని సూచనలు సలహాలు ఇవ్వాలని అలాగే ఈ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ,ఎం ఇ ఎఫ్, ఎం ఎస్ ఎఫ్ విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఘన నివాళులు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో సోమవారం దేశభక్తికి ప్రతిరూపం చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ట్రంక్ రోడ్ లో ఉన్న చత్రపతి శివాజీ విగ్రహా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన పసుపులేటి టీం. పసుపులేటి సుధాకర్ ఆదేశాల మేరకు పసుపులేటి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఘన చరిత్రను వివరించారు. ఓటమి ఎరగని వీరుడు శివాజీ అని మరాఠా, సామ్రాజ్య స్థాపకుడు, దేశభక్తికి నిదర్శనం అని చత్రపతి శివాజీ అని తెలిపారు. యువత అంతా మహనీయుల ఘన చరిత్రను తెలుసుకొని వారి అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు.